46

46

Reg No 787

అభినవసరస్వతి

[మాసపత్రిక]

సంస్కృతాంధ్రద్రావిడాది బహుభాషాపండితులు సుపన్యాసకులు నగు
శ్రీ శ్రీ జగద్గురు కాంచీకామకోటి పీఠాధిపతులచే షోడశోత్తర
శతరాజన్యసభాపురస్సరముగా వృద్ధసరస్వతియని పిలువబడిన
జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 37	1944 ఆగస్టు, సెప్టెంబరు నెలలు	సంచికలు 5, 6

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

మహారాజపోషకులకు	రు 116-0-0	పోషకులకు	రు 10-0-0
రాజపోషకులకు (ఒకసారి)	116-0-0	సహాయులకు	5-0-0
ప్రధానపోషకులకు	25-0-0	చందాదారులకు	3-0-0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, etc., etc.

మహారాజపోషకులు.

శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజావారు,
జయపురసంస్థానప్రభువులు.

రాజపోషకులు.

౧ శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహాదరుగారు,
గద్వాలసంస్థానము.

౨ శ్రీ శ్రీ జగద్గురు కామకోటిపీఠాధిపతులు - కుంభకోణము

౩ కొండపల్లి గోపాలరావు దేశముఖుగారు, హేమచంద్రపురం.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యాశంకరభారతీ
స్వాములవారు, పుష్పగిరి

౨ తంగెడ నరసింహారావుగారు, కరణము, మిర్జాంపాడు.

౩ ఆకం నాగిరెడ్డిగారు, దైవముదిన్నె.

౪ రాణి వేంకటరత్నాంబ, రాజా సురభి వెంకటజగన్నాథరావు
బహాదరుగార్లు, జటప్రోలుసంస్థానము.

౫ శ్రీశ్రీ లక్ష్మీనరసింహాస్వామివారు, యాదగిరిసంస్థానము.

౬ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

పోషకులు.

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ కొండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, మట్టెమచ్చాల.

౩ బీరవోలు రామచంద్రారెడ్డి దొరవారు, వేంకటరావుపల్లె.

౪ శ్రీమతి కవితిలక కాంచనపల్లి కనకాంబగారు,
శ్రీతిరుమల శ్రీనివాస త్రిలింగమహావిద్యాపీఠము - బెజవాడ.

౫ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౬ మియ్యాపురం రామకృష్ణారావుగారు, ప్రైవేటుసెక్రిటరీ,
జటప్రోలు సంస్థానము.

౭ చినపాముల సీతారామయ్యగారు, గుంటూరు

౮ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.

౯ శిష్ట్లా సూర్యనారాయణశాస్త్రిగారు - పట్లపల్లి

౧౦ మద్దూరి సాంబయ్యగారు-పొగాకుకంపెనియేజెంటు-పరుచూరు

౧౧ జములాపురం వేంకటేశ్వరరావుగారు, వకీలు - కంభంమెట్టు

౧౨ ఇటికాల రాజేశ్వరరావుగారు, వకీలు - కంభంమెట్టు

అభినవసరస్వతి

సంపుటము 37 | తారణ సం॥ శ్రావణభాద్రపదములు 1944 ఆగష్టు, సెప్టెంబరు నెలలు | సంచికలు 5, 6

పుష్పగిరిపీఠసంచారము

14 సం॥లకు సెలవుగా శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిపీఠము శిష్యుల ధర్మవినీతులఁజేయ సంచారమునకు బయలువెడలుట సంతోషావహము. పుష్పగిరిశబ్దమే యీపీఠమునకు మూలస్థానము పుష్పగిరియని చాటుచుండ నీ 14 సం॥ల నుండి రెంటపాళలో నిలిచియుండుట విధికృతము. ఉండినఁ బుష్పగిరిలో నుండవలె; చేసిన సంచారము చేయవలె అట్టి దానికి రెంటపాళలో నుండుటకు విధియే చోదకుఁడు. పీఠమునకుండు నగ్రహారములలో రెంటపాళకును గుంటూరుజిల్లాకును నందును సత్తెనపల్లితాలూకాకును నదృష్టము పండుటచే నట్లైనది. తచ్ఛిష్యుల ధన్యులఁ జేసినది. రెంటపాళ రేవునఁ బడినది. అనేకసహస్రజనుల కన్నము పెట్టినది. గుళ్లు గోపురములచేఁ గొమరొందినది. మఠములచే మండితము. హర్మ్యములచే నలంకృతము. బావులచేఁ బావితము. ఉద్యానములచే నూర్జితము. కదళీ ఖర్జూర నారికేళ జంబీరాది ఫల వృక్షములచే భాసితము. నానావిధవాద్యానుక్వణనాదితము. విద్వద్విప్రులచే విలసితము. యాతాయాతావనీసురముఖ్య శిష్యగణముచే నత్యంతసంబాధితము. వేయేల ? సమస్తవైభవములచేతను సముపేతమై చతుర్దశసంవత్సరములషుమారు సంపద ననుభవించినది. స్వాములవారిచే సొంత వ్యవసాయము పెట్టించినది. అగ్రహారభూముల కంపించినది. అనవరతయోగనిష్ఠాగరిష్ఠులగు యతిపతులకు రెంటపాళ పంట పండుటచేఁ గాఁబోలు నాత్మీయాగ్రహారమగు దీనినిగూడ నభివృద్ధికిఁ దేవలెనను నభిమానము జనించుటవలనను నారోగ్యము గూడ లేకుండుట వలనను నేదో జంజాటము పెట్టుకొని యీపనులు సాగించిరి. ఓపికలేక యోగనిష్ఠ యొక్కింత తగ్గించిరి. విద్యాభివృద్ధికి నుద్యమించిరి. భగవద్గీతాభాష్యమును బలుసారులు పఠించిరి. 'క్షీణాదూర్ధ్వ మతార్కికాః' కనుకఁ దర్కవేదాంతశాస్త్రవ్యాసంగమునఁ దమ కోపిక లేక

శ్రవణమైనను జరుగుచుండునని శాస్త్రపాఠశాల పెట్టించిరి. స్మార్తమత బాలకులచేఁ జదివించిరి. కావ్యములుఁ జంపువులు నాటకములు శాస్త్రములుఁ జదువుటకుఁ జాలమంది చేరిరి. కొంచెగోపన్నలకుఁ గొందఱు కంటకున్నను గొందఱు కోవిదులు కాఁగలిగిరి. అద్యతన తత్ప్రాంతాధిపతులుగూడ నాపాఠశాలయందే యభ్యసించిరి. వీరిగురువుల దీవిషయమంతయు. వారే యారోగ్యముచెడి ప్రజోత్పత్తి సం॥ముననే ప్రవేశించిరి రెంటపాళ్ళాగ్రహారము. డాక్టరులకు ద బ్బిగఁజల్లిరి. స్వదేశవైద్యులకుఁ జాలధనము సమర్పించిరి పడఁగలబాధ లెన్నిపడినను బాపము పరిపూర్ణారోగ్యము ప్రాప్తింపదు. అనవరతాత్మయోగనిష్ఠాగరిష్ఠత కనువు చిక్కదు. చిక్కకయే యిక్కరణికి మక్కువపడిరి. ఇన్ని కార్యములు చేసిరి. కాని సంచారాభావముచేఁ జాలినంత ధనము స్వకోశమున లేక సంకటపడిరి. సచివులదగ్గఱనుంచి సగముజీతము లిచ్చిరి. మాసికములకే కాక వార్షికములకును వరుస యిదే పరికించిరి. అభినవములకును నతిదూరస్థములకును నతిశయము చూపినను నాత్మీయము లను నభిప్రాయముతో నవశిష్ట మవల నెట్లో యనుగ్రహింప వచ్చుననికాఁబోలు నార్భాటములేని యభినవసరస్వతివంటి పత్రికల కర్ధవార్షికమే యందఁజేసిరి. పరిజనమును బంపివేసిరి. పాతికపా లుంచుకొనిరి. మతశిష్యుల మట్టుచేసిరి. సకలము సంతృప్తముఁజేసి యుపయోజ్య ముంచుకొని యగ్రహారాదాయముతో నన్నసత్రమున కంతరాయము లేకుండను మతప్రాసాదనిర్మాణాదికము మానకుండను గావ్య చంపూ నాటక శాస్త్రపాఠ శ్రవణ మనన నిదిధ్యాసలతోఁ గాలము గడపిరి. ఇట్లు రెంటపాళ కీర్తి యింట మింట నంటించుచున్నను గృషీవలులు కృతజ్ఞత లేక సిస్తులు చెల్లింపమని నితరాగ్రహారములకును నినాముభూములకును నేవో యిబ్బంది లేర్పడుటను వ్యాజ్యెములుగూడ వేయవలసివచ్చుటయు వినపాముల లక్ష్మీనృసింహముగారు వీరిపక్షమునఁ బనిచేసి విజయము సంపాదించిరి. వీరి యొక్కయు గింజుపల్లి పున్నయ్యగారియొక్కయు బోయలకుంట సుబ్బనరసయ్యగారియొక్కయు సాచివ్యముతో నీ చెప్పిన వ్యవహార మంతయు నెట్లో నడచినను సంచారమునకు బయలుదేఱుటకు మాత్రము స్వాములవారు సాహసింపలేకపోయిరి. ప్రధానులు బలవంతపెట్టినను బ్రయో

జనము లేకపోయెను. అనారోగ్యముతో నటన మొనర్చిన నాయాస పడుచునన్న యడలు యతిపతి కగ్గలమయ్యెను. పీఠాధిపత్యమే పెఱల కొసంగి విశ్రాంతితీసికొనుటకు విచారించెను. అందుల కర్హాపురుషు నన్వేషించెను. తృప్తికరుఁడు దొరకకపోయెను. ఆస్థానపండితులగు మల్లాది రామకృష్ణచయనులవారి మనుమఁడు దక్షిణామూర్తిశాస్త్రి తనయుఁడు కనఁబడినను వారి నియమములను వహింపలేకపోయిరి. ఇంకొకరికోసము సచివుల నెక్కడెక్కడికో పంపిరి. ఏదియు ముడివడక హృదయపద్మము ముకుళించియున్న యిట్టిసమయముననే కట్టిడులై మర్మవిస్మృతశిష్యులు పదివేలరూపాయల విలువగల బంగరువస్తువులు దొంగిలించిరి. ఆరోగ్యము లేకయు నన్యదృగాభీలపరంపరలను నంత రంగమునకు సుంతయు స్వాస్థ్యము లేక శరీరము విడుచుటయే సుఖకర ముగా స్వాములవారు భావించుచుండుటయు నింతలో నింకొకబాధ యేర్పడియెను. అమాత్యు లగదంకారులకొఱకుఁ బరిజనులఁ బరువె త్తించిరి. పెట్టె శేడ వేసికొని గుంటూరునుండి యొక డాక్టరుగారు వెంటనే వేంచేసిరి. ఇంజక్షనులని యేమేమియో పిలుఁదులు రెండును బ్రిదులఁ బొడిచిరి. వచ్చినబాధ పోఁగా నిచ్చిన యింజక్షనుల బాధ హెచ్చయ్యెను. పెద్ద వ్రణములై పినాకిలో నైక్యపఱచెను.

శ్లో. యమాద ష్యధికో వైద్యో, యమః ప్రాణహరో మతః,
ధనప్రాణహరో వైద్యః, పాపినం తం విసర్జయేత్.

ఇట్టివైద్యులవిషయమయియే బసవరాజీయమం దీశ్లోకము ప్రక టింపఁబడినది. నహి సకలవైద్యవిషయః అట్లభినవోద్దండవిద్యానృసింహ భారతీస్వాములవా రవతారము చాలింపఁబోవుట కైదాఱుదినములు ముందుగానే యాపీఠమున కర్హుఁ డెవ్వరాయని యాత్మ నాలోచించి యాలోచించి యున్నిటను దమ కనురూపుఁ డన్నకుమారుఁడే యగుట నవలోకించి విధ్యుక్తవిధానముతోఁ బీఠాధిపత్యముం బ్రసాదించిరి. అట్లు విక్రమ సం॥ ఆషాఢ శు ౨ (7 7 40) అభినవోద్దండవిద్యాశంకర భారతీస్వాములవారిచే నధిష్ఠితమై యథాపూర్వముగం బుష్పగిరి పీఠము పొలుపారుచున్నయది. ఎల్లవిధముల నీస్వాములవారు గురు స్వాములఁ బురుడించుచుండుట పొడకట్టుచున్నది. కాని పీఠాధిపతి

పీఁటవెట్టుకొని యొక్కచోటనే యుండవలసినవాఁడు కాఁడు. దేశదేశములుఁ దిరుగుచుండవలె అఖిలశిష్యుల యాచారవ్యవహారములు నరయుచుండవలె. తగు ప్రాయశ్చిత్తాదులు దయచేయుచుండవలె ఇట్లు జనులఁ బవిత్రులఁజేయుచు సంచరింపవలసినగురుపీఠ మొకచో నుండు టొప్పదని యొక ప్రవాదము బయలుదేఱినది. ఇయ్యది యెండోమెంటుబోర్డులోఁగూడ నేర్పడినది. పీఠమూలస్థానమైన పుష్పగిరిని దత్ప్రాంతములను దద్దయు నినాముభూములు తనరారెడిని. అవ్వాని నెల్ల నదనున కరిగి యరయమి నాదాయ మంతగా నగపడదు. కడప కర్నూలు మున్నగు జిల్లాలవారు స్వాములవారి దర్శనమునకై, చంద్రికకై చకోరికవలె నిరీక్షించుచున్నారు. ఈయా హేతువులచే తను బీఠమం దేనాఁటికిని బెట్టవలసిన ఖర్చు (సద్వ్యయము) లకుఁ దక్కరొక్కములు బొక్కసమున లేకుంటను స్వాములవారి నొప్పించి సచివులు సంచారమునకు లేవఁదీసిరి.

కాని పీఠమూలస్థానమగు పుష్పగిరికే ముందు పోఁదలఁచిరి. రెంటపాళాగ్రహారమునుండి లేచిన లేచుటతో రెండామడదూరమందున్న నర్సారావుపేటసమీపమందలి లింగంగుంట్లాగ్రహారమున లీలమైఁ బోయి వ్రాలెఁ బీఠము. అయ్యగ్రహారబ్రాహ్మణు లారంభించిరి యతిపతులకు భిక్షలు పాదపూజలు. నర్సారావుపేటనుండి నడవఁదొడఁగి రేక జనులు స్వాములవారి సన్నిధికి. ఇరువది సం॥లకుఁ బైఁగా నరుదెంచిన గురువరుల చరణములపై నొఱగఁ దొడఁగిరి. భక్తిప్రపత్తులతోఁ బ్రజ లిట్లు పఱతెంచుచు స్వాములవారని విడుచుట సమ్మతముగాక నర్సారావుపేట కాహ్వానించుటయు మంచిది కానిమ్మని మంత్రులు పీఠము నాపేటలోఁ బ్రవేశపెట్టిరి బ్రాహ్మణసభవారిది ప్రథమభిక్ష జరిగెను. పదపడి ప్రత్యేకించి బ్రాహ్మణులే యొకరితరువాత నొకరు భిక్షావందనముల కుపక్రమించిరి. భక్తిప్రపత్తులు బహుళమయ్యెను. ప్లీడరు లెందఱో భిక్షుకుల భిక్షకుఁ బిలిచిరి ప్లీడరుగుమాస్తాలందఱును రు 500 లు చందావేసికొని భిక్షాపాదపూజలే కాక పెద్ద గజోత్సవమే కర్మందిరాట్టునకుఁ గావించిరి ఊరంతయు నుత్సాహముతో నుప్పొంగెను ఊరుజులు ద్వారములు మూసికొనిరి. వీరికి వేదోక్తకర్మాధికారము కావలెనఁట; అయ్యది యీపీఠాధిపతు లీవలె

నఁట. శృంగేరిపీఠాధిపతులు భంగపడిరఁట. అర్థములేని వ్యాహారములు. శృంగగిరిపీఠాధిపతులు తీసివేసిన వేదోక్తకర్మాధికార మిమ్మని పుష్పగిరిపీఠాధిపతులతోఁ బోరాడుటేటికో బోధపడదు.

ఏవివాదములుఁ బెట్టుకొనక యిపుడు పీఠాధికారులఁ బూజించు బ్రాహ్మణుల కెవరిచ్చిరో వేదోక్తకర్మాధికారము? తమకున్న యయ్యధికార మెవరు హరించిరి? స్వయముగానే పోఁగొట్టుకొనిరా? కానిండు. ఎట్లుపోయినను బోయినట్లే. పోయినది పుష్పగిరిపీఠాధిపతు లీయలేరు. ఇందుల కేమియు జవాబుచెప్పరు. అట్లని వారిని బూజింపరో? పూజింపకుందురుగాక. దేశో విశాలః, ప్రభవో హ్యనంతాః. నర్సారావుపేటప్రజల గురుభక్తి నానాఁటి కభివృద్ధి నొందుటయు స్వాములవారి చాతుర్మాస్యముగూడ నాయూరనే చేయించుచుండిరి. వైశ్యులు వైదొలఁగినను సచ్ఛూద్రులైన రెడ్లు కమ్మవారుఁ గొందఱు పరమోత్సాహభరితులై బ్రాహ్మణులకు బాసటగా బహూకరించుచు స్వాములవారిని సంసేవించుచున్నవారు.

అధఃప్రకటితము లవలోకించి యార్యవైశ్యులు నిజకర్తవ్యము నిర్ణయించుకొందురుగాక.

(శివభారతము, శివాజీప్రబంధము అష్టమాశ్వాసము)

చం. శివపతి క్షత్రియుండగుట సిద్ధము. ఐనను దత్ప్రసిద్ధగౌ
రవములు వోయెఁ బెక్కులుతరంబులనుండియు. కొన్నివందలేం
డ్లవధిగ వీరివంశమున నాగమరీ త్యుపనీతిసంస్క్రియా
ది విధు లెఱుంగ. మిప్డనుమతింతురొకో యభిషేకసత్క్రియన్. 118

చం. ఇరువదిరెండువత్సరము లేగినచో నుపనీతిసత్క్రియా
భరితులుగాని క్షత్రియులు వ్రాత్యులనంబడుచుండ నెన్నియో
తరములనుండి జందెమును దాల్చుటమున్నగ వేదకర్మలే
ఎఱుఁగనివారి వ్రాత్యులనరే? అభిషేకము వారి కొప్పునే? 119

ఉ. పోయిన రాజ్యముల్ విభవముం దతపౌరుషశక్తియుక్తి న
త్యాయతరీతిగా మరల నందిన నందఁగవచ్చు. ఎన్నఁడో
పోయిన వేదకర్మ లెడఁబోయిన జాతిమహత్త్వముల్ పృథ
క్కాయము నెత్తకున్నఁ గొనఁగా నగునే తన బల్మిపెంపునన్ 120

మ. అపరాధీనము వేదశాసనము. పూర్వాచార మద్దానికిన్
విపులాదర్శము. దాని దానఁగొనుటే విధ్యుక్తధర్మంబుగా
కపలాపించి పరాభవించి కృతకార్థాపత్తి గల్పించి స్వా
ర్థపరంబౌనటు బల్కఁ గొంట దగునే ధర్మప్రతిష్ఠాపకుల్ ? 121

సీ. త్రిపురుషావధిగాఁగ నుపనీతిసంస్క్రియ విడుగుచో మూఁడవపురుషుఁడైన
అశ్వమేధంబో వ్రాత్యస్తోమయజ్ఞమో యాద్దాలకవ్రతమైనఁ గాని
తగిన ప్రాయశ్చిత్తముగ సల్పి యుపనీతుఁడగుచు నధ్యయనయోగ్యతను బొందు.
ననిరి వ్యాస వశిష్ఠ మను గదాధర యాజ్ఞవల్క్యాది ధర్మప్రవక్తలెల్ల.
రటులె నాల్గవపురుషుఁ డధ్యయన మొకటిదక్క నన్నిసంస్క్రియలు బొందఁగలఁడనిరి
సొరిదిఁ బారస్కరిక గృహ్యసూత్రవివరణముల ధర్మశాస్త్రార్థవిత్తములు బుధులు.

సీ. పండ్రెండుతరములవఱకుఁ బండ్రెండేండ్ల మునిగియు ప్రాయశ్చిత్తము గొనుమీఁద
వ్రాత్యసంస్కార మర్హమటంచుఁ గొందఱుఁ దరము లవెన్నివత్సరము లన్ని
మునిగియుం బ్రాయశ్చిత్తమునఁ బెక్కుతరములకును సమర్హమటంచుఁ గొంద ఱాన
తిచ్చి రాపస్తంబగృహ్యసూత్రోజ్జ్వలావృత్త్యుపవ్యాఖ్యానవివరణముల
అన్నిమతములలోఁ బురుషాంతరముల తారతమ్యమె కాని సంస్కారవిధులు
కూడవను పూర్వపక్షియకోటి లేదు. కలదు సద్విధి వ్రాత్యసంస్కారమునకు. 126

ఉ. పోయిన వేదకర్మ మొదఁబోయిన జాతిమహత్త్వ మింక రా
దే యననేల! వచ్చునని యేకద పెద్దలు వ్రాత్యసంస్కృతిన్
చేయ ననుజ్ఞ యిచ్చి. రిటు సేయుచు శుద్ధిని బొందుటే పృథ
క్కార్యము నెత్తు. టిన్నియుం జగంబున వేదవిభుత్వబద్ధతుల్. 128

ఉ. ఇన్నియుం సంప్రతింప మన కిప్పటి కీశవరాజవంశమం
దిన్నితరాలనుండి నిగమేరితకర్మలు లేవటంచు ని
ష్పన్నము సేయరాదగుట వచ్చినలోపము వ్రాత్యసంస్క్రియా
స్కన్నముఁ జేసి సన్నుతముగా నభిషేకము సేయుఁ డొప్పుగన్. 130

మ. ఇది శాస్త్రీయమతంబు. శిష్టజనులం దీనాఁటి యాచార మి
య్యది. పౌరాణికగాథలం బ్రబలదృష్టాంతంబు లిం దెన్నియే
విదితంబుల్. విపరీత మెయ్యెడల భావింపంగ లేదౌట న
భ్యుదయాకాంక్షులు ముందుకేగవలె శ్రేయోదాయిమార్గంబులన్. 131

చం. పరులమతంబు నేఁడు బలవంతముగాఁ బయికెక్కి యెట్టియం
తరములఁ జొచ్చి హైందవమతంబును మ్రింగుచునుండ దేవతా
వరములు సంతరింపుచు శివప్రభుఁ డాపద లోర్చుచుం దదు
ద్ధరణము సల్పుటెల్ల విదితంబయి తోడ్పడ జాగు సేతురే ! 133

మ. పరిలోకైకవైదికాశయములన్ భావించి నేనిట్టు లీ
పరిషత్పండితసర్వసమ్మతి రహింపం దీర్పుగావింతు. ఏ
అఱలే కాగమసంప్రదాయములఁ బ్రాయశ్చిత్తముం దీర్చి ని
ర్భరసమ్మోదము మీఱఁ జేయఁగఁదగుం బట్టాభిషేకక్రియన్. 137

చం. అనునెడ నందఱున్ జయజయధ్వనిపెల్లుగ గాంగభట్టు తీ
ర్పును గొనియాడి స్వీయముదముం బ్రకటింప శివప్రభుండు నె
మ్మనము కొఱంత దీఱ ముఖమండలి నొండొక వెల్గు మీఱ వం
దన మొనరించి మించిన కృతజ్ఞత వెల్వడ నిట్టు వాకొనెన్. 138

మ. చతురంగంబుల నొడ్డి మాఱుకొనియున్ సాధింపఁగారాని య
ద్భుతవేదోదిత పట్టబంధనము కందుం గుందు లేకుండ నీ
ప్రతిభాశక్తి జయించి క్షత్రవిభుతాప్రాజ్యస్వరాజ్యంబు ని
ల్పితి. మీమేలునకుం గృతజ్ఞులము. తూలెన్ నేఁడు దుర్వాసముల్. 140

మ. ఇఁకఁ జేయంగల సర్వకార్యముల మీరే నిర్ణయం బిచ్చి వా
నికి సంభారము లెట్టి వెన్నవలెనో నిండారఁగాఁ గూర్చి యా
జకులుం బెద్దలు కార్యకర్తలు హితుల్ సర్వంబు మీరొచు వై
దికదీక్షావిధిఁ బట్టబంధ మనురక్తిం బూర్తిగావింపుఁడీ. 141

మ. అనుమాటల్ విని గాంగభట్టు శివరాజా! అట్లయౌఁగాక. నీ
అనుసంధానము కాదనంగలమె! పూర్వాన్నకృత్య ముప్పొంగెనేఁ
డనఁగా సర్వము నిర్వహింపు. మిపుడే యాహ్వానముల్ తోడిరా
జనికాయంబున కంపు. మెల్లయెడలం జాటింపు సేయింపుమీ. 142

ఉ. ఈసభ నింతమాత్ర ముగియింతునటంచు వినిర్ణయాపర
వ్యాసుఁడు గాంగభట్టు తెలుపన్ శివరాజు సదస్యులన్ సప
ర్యా సముపాస్తి వీడ్కొలిపి యర్హములౌ పనులెల్లఁ దీర్ప వి
శ్వాసులఁ గార్యదక్షులగువారల మంత్రులఁ బంపె వేడుకన్. 144

ఉ. వారును రక్తి భక్తి మదిఁ బర్వులువాఱఁగ గాంగభట్టుతీ
ర్పారసి పింగళేసచివు వానతిఁ గార్యములెల్ల వార్చి సం
భారములెల్లఁ జేర్చి సువిధక్రముగాఁ బురమెల్లఁ దీర్చి నా
నా రుచిరప్రకారముల నవ్యత భవ్యత గూర్చి రెల్లెడన్. 145

మ. యమదీక్షానియతోపవాసముల సాయంప్రాతరాజ్యాహుతి
క్రమహోమంబుల దైవతార్చనలఁ దీర్థస్నానదానాదికా
ర్యములం దీర్చుచుఁ బంచరాత్రముల వ్రాత్యస్తోమయజ్ఞంబు సాం
తముగావించె శివప్రభుండు పరిశుద్ధక్షత్రతేజస్వియై. 154

శా. ప్రాయశ్చిత్తవిధాన మిట్లు నెఱవేఱన్ జాతకర్మాదు లా
మ్నాయప్రోక్తముగా విధింపుచు ద్విజన్మత్వంబు సిద్ధింప దీ
క్షాయుక్తం బుపనీతిసంస్క్రియ వెలుంగన్ బ్రహ్మసూత్రంబుతో
గాయత్రీజపశుద్ధుఁ జేసిరి శివబ్రహ్మనాథు నయ్యాజకుల్. 155

తే. వేదపారస్వనంబులు వివిధమధురతూర్యనాదముల్ మాగధస్తోత్రగీతు
లలముకొనుచుండ గాంగభట్టార్యుఁ డపుడు శివమహీనాథుఁ బట్టాభిషిక్తుఁ జేసె. 163

శ్రీ తిరుమల త్రిలింగమహావిద్యాపీఠమున
పండితరాయవర్ధంతిరోజు (24-11-1943 తేదీన)
పండితపరిషత్తులోఁ జదువఁబడిన పద్యతారావళి (విజయవాడ)

ఉ. శ్రీయలుమేలుమంగ తనుఁ జేరి భజింపఁగ శేషశైలముం
బాయక నిల్చి సాధుజనపాలన సేయుచు నీతిబాధలం
ద్రోయుచు లోకకంటకుల త్రుళ్ళడఁగించుచు మించు యోగిరా
డ్గేయుఁడు వేంకటేశ్వరుని కీర్తివిలాసము ప్రస్తుతించెదన్. 1

సీ. ఆపదల్గని మ్రొక్క నాదరించుటఁ జేసి యాబాలగోపాల మరుగువాఁడు
విష్ణుశబ్దార్థము విస్పష్టమొనరింప నూరూర నింటింట నున్నవాఁడు
ఏడుకొండలపైన నెక్కి నిల్చుటఁ జేసి యఖిలభారతభూమి నరయువాఁడు
ముడుపుగట్టిన బాధ లుడుపనేర్చుటఁ జేసి వసుధాధినాథుఁడై వఱలువాఁడు
భోగమోక్షములకు వాసభూముఁ డగుట శంకరాచార్యచేత సంస్థాపితుండు
భక్తజనముల ముంగొంగుపైఁడిమూట వేంకటేశ్వరదేవుఁడే వేల్పు కలిని. 2

సీ. హరిహరశబ్దార్థధరనామకుండౌటఁ బరతత్త్వవస్తువై [illegible]వాఁడు
మంగళాయతనమా మంగఁ జేపట్టుట శుభపరంపరలచే సొక్కువాఁడు
త్రిజగత్కుటుంబిత్వదీప్తిచేఁ బ్రజలకు వడుగులు పెండ్లిండ్లు నడుపువాఁడు
అఖిలదైవతపూజ లంతరించెడినాఁడు నిత్యోత్సవములతో నిలుచువాఁడు
గోపురాల పైఁడికుండలకాంతిచే గోపురాలకాంతి నాపువాఁడు
జ్ఞానదీపకళలఁ గప్పి భూగగనముల్ వెలుఁగఁ జేసి తమము విఱుచువాఁడు. 3

తే. అలమందలు పూఁదోఁట లమరువాఁడు చూచువారల మనములఁ దోఁచువాఁడు
కరుణగలవాఁడు సాధులఁ గాచువాఁడు, ఏడుకొండలవాఁడు మ మ్మేలువాఁడు 4

సీ. వేదనాదములతో వివిధతూర్యములతో నిర్భవ స్తవములతో నిద్రలేచి
ఆకాశగంగతో నభిషేకవిధితోడఁ గస్తురినామంబు నిస్తుపఱచి
అవసరమ్ములతోడ నారగింపులతోడఁ బలిహారదధితోడ బొజ్జ నింపి
పునుఁగుజవ్వాజితోఁ బూలయంగీలతోఁ దోమాలసేవతో, తోషితుఁడయి
గజమహోత్సవముతో గరుడోత్సవములతో రథమహోత్సవముతోఁ బ్రభుతఁగాంచి
డోలావినోదియై కేళీవిలాసియై యలుమేలుమంగ కేలందిపట్టి
గాయకు ల్వాడంగఁ గవులు సన్నుతిసేయ గణిక లాడఁగ భక్తగణము గొలువ
నిందు పేరోలగంబున్న దండివేల్పు వేంకటేశ్వరుఁ డడఁచి మాసంకటములు
సకలశుభముల నొడఁగూర్పఁజాలినట్టి వరకృపావీక్షణము విందు నెఱపుఁగాత. 5

మ. అమరావాసము వాసి శంకర జటాహర్మ్యమ్ము గైసేసి భూ
రమణిన్ డాసి భగీరథోక్తి వసుధన్ రాజిల్లు భాగీరథీ
సమమై చన్ హరితేజమే నిలిచె నాచార్యోక్తి శేషాద్రిమం.
న్నమృతానందగురూక్తిఁ దత్కుటియ విద్యాపీఠిపై రాజిలన్. 6

తే. పీఠమున నిల్పి తత్కుటి వేంకటేశు శిష్యులం గూర్చి పూజలు సేసికొలువ
చిత్తశుద్ధిని గోరి యర్చింపవచ్చి రార్యు. లవధాని వారిలో నధికుఁడయ్యె. 7

ఆ. గురునిబోధమెల్ల గుఱుతుతో నిలుపుచు వారు పరమపదము సేరినంత
గురునియాజ్ఞ తానె గురువుగా బోధించి తత్త్వమెఱుకపఱచి తరలె దివికి. 8

ఆ. కలఁడు నిరుడు. నేఁడు కానరాకున్నాఁడు కాని గురునితోడఁ గలసి యిచట
నిలిచియున్నవాఁడు నిర్మలానందుఁడై. వానిజీవితంబు వర్ణితంబు. 9

సీ. ప్రభవించినాఁడవు పండితవంశాన శిష్టవిప్రాగ్రణిసింధువందు.
చదివినాఁడవు పురాణసంస్కృతాంధ్రములలో సాహితీవిజ్ఞానశాస్త్రములను.
పండితరాయఁడన్ ప్రఖ్యాతిగన్నావు. కవిపుంగవఖ్యాతి గాంచినావు.
మనుసనాతనధర్మమును బ్రతిష్ఠింపఁగా శక్తిమించినకృషి సలిపినావు.
కాలము విబుధగోష్ఠిలోఁ గడపినావు. గురుల సేవించి ముక్తిని గోరినావు.
ధన్యుఁడైనావు. భవవార్ధి దాఁటినావు. అనఘ ! సుబ్బావధాని ! నీ వలఁతివగుదె !

సీ. కాలేజిలో విద్య గఱచుచు వక్తవై బంగారుపతకమ్ము వడసినావు.
వింశతిదాఁటకే వేంకటేశ్వరసహస్రము నాటకమువ్రాసి చాఁటినావు.
పండితు ల్మన్నింపఁ బ్రభులు సన్మానింప యశమంది వసువంది విసివినావు.
ప్రౌఢవయస్సున వైరాగ్యయుతుఁడవై గురుసేవ బుధసేవ గూర్చినావు.
ఎఱిఁగినావు గురుల. కెఱిఁగినాఁడవు తత్త్వ. మెఱుఁగఁదగినవారి కెఱుకపఱచి
పరము ఇరముసేసి భవబంధములఁ ద్రోసి వ్రాసినావు గురునిపరమబోధ. 11

సీ. ఉత్తమోత్తముఁడవై యుద్యోగమెల్లను ధర్మరక్షకు మేను దార్చినావు.
కలవాఁడవయి యహంకారవంచనకయి జోలెతో ముష్టెత్తఁజాలినావు.
గురునిమించిన శిష్యవరుఁడవై గురుపీఠ మెక్కి సచ్ఛాత్రుల నేలినావు.
అర్థశతాబ్దాల కవతారమును మార్చి యమృతస్వరూపివై యలరినావు.
పుచ్చుకొంటి. వారల కిచ్చితి హెచ్చుగా. మెచ్చఁబడితి. వారల మెచ్చుచుంటి.
తెలుపఁబడితి. వారలఁ దెలిపితి లెస్సగా. మ్రొక్కి మంటి. వారల మ్రొక్కుకొంటి.

సీ. ఒకపరి నీగోష్ఠి నున్న సుధీమణి మఱుజన్మమగుదాఁక మఱవఁబోఁడు.
వక్తవై నీవు సంభాషింప వినువాఁడు పరవశమ్మునఁ గాల మెఱుఁగఁబోఁడు.
వాదింప నీతోడ వచ్చిన మొనగాఁడు పరిపంథులను గెల్వఁ దిరుగఁబోఁడు.
పద్యముల్ కీర్తనల్ పాడ నిన్గనువాఁడు కలలలో నీహొయ లనకపోఁడు.
మాటపొంకమెంత? మర్యాదసొకెంత? ధైర్యమెంత? విజయవీర్యమెంత!
కవనధాటియెంత? కంఠసౌష్ఠవమెంత? ముచ్చటెంత? గుణము మెచ్చుటెంత! 13

సీ. ఘనుఁడవౌటకు రసగ్రాహణత్వమే కాక క్షేత్రబీజావాప్తి సేఁత సాక్షి.
ఉరుకళానిధివౌట హరుసేవనే కాక విబుధసంతర్పివై వెలయు సాక్షి.
రవివౌట విజ్ఞానరశ్మిచేతనె కాక యజ్ఞానతిమిరము నడఁప సాక్షి.
అశ్వినీదైవత్య మాకృతినే కాక వైద్యరాజత్వంబు ప్రబలసాక్షి.
ధర్మమూర్తివగుటఁ దనవారిఁ బెఱవారి నొక్కరీతి నరయుచుంటె కాక
దుష్టమతులకెల్ల దుశ్శాసనుఁడవౌట సాక్షి. దేవతాంశసంభవుఁడవు. 14

ఉ. ధర్మము వీడఁబోవు. బుధతండముల న్విడనాడలేవు. దు
ష్కర్మము సూడలేవు గురుకార్యభరంబున వీడఁబోవు. స
న్నిర్మలతత్త్వబోధ విడనేరవు. పోరెడి వీరపంక్తికిన్
వర్మము నా వెలింగెదవు వైదికకోటికి నుక్కుకోటవై. 15

ఉ. ఎత్తఱి ధర్మహానియగు నీశ్వరుఁ డప్డు నిమిత్తమాత్ర మా
యత్తముసేసి యోర్తుఁ గుమతాళి నడంచెడి. నట్టు కాక యా
చిత్తరకాఁడె యన్నిటికిఁ జేరెము వాఱిన నౌనె? నేఁడు నీ
చిత్తమునందు నిల్పి సరిఁజేసెఁ గలింగల కల్మషంబులన్. 16

ఉ. గ్రద్దలు హంసలై ద్వివిధగణ్యములౌ ద్విజజాతి. వానిలో
గ్రద్దలు గ్రామ్యభోగములఁ గాంచి నశించును. రాజహంస లా
సుద్దుల వీడి సత్పథము చొచ్చి చరించుచు మానసంబునన్
తద్దయు శాంతిసౌఖ్యముల ధన్యతగాం. చటు నీవు వానిలో
గ్రద్దవు గావు. హంసవయి క్రాలితి. వ్రాలితి క్షీరవార్నిధిన్. 17

ఆ. సర్వకళల నిండుమసముఁడవై పోషించి విబుధగణము నమృతవిషయతృష్ణ
విధి విధుంతుద ముఖవివరమ్ము సొరఁగనీ. వాంధ్రభూమి కిప్పు డమవసయ్యె. 18

ఆ. విపణివీథులున్న వేల సౌధములున్న సూరులున్న ధర్మవీరులున్న
నీవులేమి శశివినిర్గతదివివోలె విజయవాడ మాకు విజనవాడ. 19

ఆ. పోయితనుచుఁ జింతవోవుటయే కాని పోవఁగలవె యాంధ్రభూమి వీడి ?
మలినతనువు వీడి మాణిక్యమై యశఃకాయమూర్తివగుచుఁ గ్రాలుచుంటి. 20

తే. బాల్యమిత్రుఁడవగుట మాభాగ్య మెదలి పితరులంగూడి స్వర్గాన వెలయునీవు
ధర్మతృష్ణాతురుఁడవౌట దప్పిదీఱఁ దావకీనకథాసుధాతర్పణములు
సేసెదను నీకు నవధాని ! చిన్నవోకు. 21

ఉ. కాయము వీడిపోఁదగినకాలము వచ్చినఁ జింతలేక ని
శ్శ్రేయసచింత సేయుచు విశేషమనీష గురూపదేశముల్
పాయక ధర్మము న్నడప బద్ధులుగా నియమించి శిష్యులా
మ్నాయముతోఁ దదంగముల మానకుఁడంచుఁ ద్యజించె దేహముల్ 22

ఆ. ఉక్కుకోట గూలెఁ జెక్కులై ముక్కలై. వర్మ మడఁగె. బలము వాసిపోయె.
పీఠభూమి వీడి. వెఱవక ధ్వజమెత్తి కత్తిదూసి నిల్చెఁ గనకమాంబ. 23

ఆ. కుడిభుజమ్ము వోలి కూలఁగా నవధాని చింతపడక గురుని శిక్షవలన
ధర్మబలము గూర్చి దనుజాంశజుల నార్చ నడుముఁగట్టెఁ దాను నారియయ్యు. 24

ఆ. ధీరురాలు. కార్యదీక్షాస్వతంత్రిణి. పరమభక్తురాలు గురువులయెడ.
జ్ఞానవృద్ధురాలు. కవితావిశారద. శారదాంశజాత. సాధుశీల. 25

ఆ. జాఱిపోయె శశి. విచారమందకుఁ. డిదె యరుణరేఖ ప్రొద్ది నలమె ననుచు
వేఁగుచుక్కరీతి వెలుఁగిచ్చుచున్నది. కర్మసాక్షిఁ జూడఁ గనకమాంబ. 26

ఆ. భరతభూమి ధర్మపథమును నడఁపఁగా భారమూనినాఁడు శ్రీరమణుఁడు.
తగినవాని మరలఁ దడవి మార్చకపోఁడు ధీరు ధర్మవీరు దేశికునిగ. 27

గుత్తికొండ
పల్నాడుతాలూకా

ఇట్లు
బుధజనవిధేయుఁడు
అక్కిరాజు చంద్రమౌళిశర్మ

— ఔచిత్యము —

(మధునాపంతుల సూర్యయ్యశాస్త్రిగారు)

మన యాంధ్రవాఙ్మయము - నేఁడు విశ్వతోముఖముగా నభివృద్ధినొందుచున్నది. ఆయభివృద్ధి యుచితమార్గముననా యనుచితమార్గముననా యని ప్రశ్నించుకొని ప్రత్యుత్తరములు చెప్పఁజూచుట కిది యవకాశము కాదు. ఈప్రశ్నములు మన వాఙ్మయములో ననసేల? ప్రపంచవాఙ్మయములం దంతటను బుట్టుచునేయున్నవి.

విభావనకైనను "ఔచిత్య" మనునది ప్రధానాంగమని ప్రాచీనమహాకవుల యభిప్రాయమే కాక యభిజ్ఞుల యందఱ యభిప్రాయముకూడ నైయున్నది. భావనకే గాదు, సర్వవిషయములలో నౌచిత్యమును బాటింపవలసియే యున్నది. మాటలో నౌచిత్యము, పాటలో నౌచిత్యము, నడకలో నౌచిత్యము, నవ్వులో నౌచిత్యము, తుదకు: బానుగంటివా రనిన ట్లేడ్పులో నౌచిత్యము, ఒకదానిలో నేల? అన్నిటియందు నౌచిత్య ముండితీరవలయును. ఔచిత్యమనఁగా నుచితత్వమనికదా యర్థము? ఏదైన ననౌచిత్యముగా నున్నచో వీలులేదు. ఈ యనుచితత్వమనునది వాఙ్మయవిషయమున నున్నచోఁ గళ్లో పాఠకునకుఁ జెప్పలేనంత శిరోవేదన కలుగును.

"ఇంద్రశత్రు ర్వర్ధస్వ" మన్నగు వాక్యములందు స్వరానౌచిత్యము తటస్థించుట చేతనేకదా యాగకర్త మరణించెను ? కనుక రాజసేవయందు భాషాసేవయందు వక్తృత్వమునందుఁ గవిత్వరచనమునందుఁ, బ్రధానముగా దీనిని బాటించనిచో నప్రతిష్ఠకుఁ బాల్పడవలసివచ్చును.

సారస్వతసామ్రాజ్యములో రసధ్వన్యాదుల కగ్రస్థాన మొసంగియున్నారు. అవియును నుచితత్వముతో నున్నపుడే శోభింపఁగలవు. సర్వప్రధానమైన యిట్టి యౌచిత్యమును బాటించినకావ్యములే నేడు మనకుఁ బ్రమాణగ్రంథములై యున్నవి. దానినిఁ బోషించిన కవులనే మనము గౌరవించుచున్నారము.

క్షేమేంద్రమహాకవి యీయౌచిత్యము ననేకవిధములుగాఁ జెప్పియున్నాఁడు.

మ. బకవిధ్వంసి జటాసురాంతకు హిడింబప్రాణహారిన్ గీ
చకనిర్మూలనకేళిలోలు సమరోత్సాహైకశీలప్రవ
ర్తకు నాగాయుతసామ్యకీర్తితబలోదగ్రుం బ్రతివ్యూహదా
హకు భీముం గొనివచ్చు ధర్మజుఁడు బాహాటోపముం జూపఁగన్.

భీముని వీరచరిత్రమునకుఁ దగియున్న విశేషణములు రౌద్రరసస్ఫోరకములై యీపద్యమున నెంతయందమును గూర్చినవో పరికించితిరా?

శా. పూర్వాభ్యస్త శరాసనముంబలెఁ గరాంభోజమ్మునం బట్టి విల్
మౌర్వీధూర్వహణంబుగాఁగ నవలీలన్ వంచి పంచాస్త్రత
ద్గీర్వాణాంకశరవ్య మవ్యయగతిం ద్రెళ్ళంగ నేసెన్ సురల్
శర్వాణీశుఁడె యీతఁడంచు సుమవర్షంబుల్ ప్రవర్షింపఁగన్.

(పాంచాలీపరిణయము)

ఈపద్యమును గర్కశమగు శరాసనము వంచునప్పుడు చెప్పియున్నాఁడు కాని యీసందర్భమున హస్తమున కంభోజసాదృశ్య మనుచితముగా లేదా?

ఉ. చూచుటలే దశోకవని. చొచ్చి యటుంజని చూచెదంగదా.
యాచపలాక్షి మజ్జనని యచ్చట నుండినయేని లెస్స, లే

దా చేతురానసుండు మొదలైన సుపర్వ లెఱుంగఁ జిచ్చులో
వైచెదఁగాక యీతనువు వానరవీరులమ్రోల నైతునే!

(రామాభ్యుదయము)

ఇందు వెనుక "మజ్జనని" యనుచు ముందు "చపలాక్షి" యను విశేషణ ముప యోగించుట యౌచిత్యభంగము కాదా? కావ్యములయం దుపయోగించు వృత్తములకుఁ గూడఁ బ్రాచీనకవిశేఖరు లుచితత్వమును బాటించియున్నారు.

నృపాదుల శౌర్యగుణములను వర్ణింపవలసివచ్చినపుడు పూర్వాంధ్రకవులు ప్రాయికముగా మత్తేభశార్దూలములనే వ్రాయుచువచ్చిరి.

మ. విలసద్గాండివచాపనిర్గతి గనత్ విద్యుల్లతాలీలగా
నలఘుస్ఫారకపిధ్వజధ్వని సముద్యద్గర్జచందంబుగా
జలదాకారత నొందెఁ దే. రితఁడు పర్జన్యాకృతిం బొల్చె దో
ర్బలతీవ్రారినిదాఘదుర్విషహగర్వస్ఫూర్తి నిర్మూర్తిగాన్.

ఇది యీవృత్తమునఁ జెప్పినఁగాని శౌర్యస్ఫూర్తి కానేరదు. ఇదియు నౌచిత్యమే గదా?

తఱచుగా ఘోరయుద్ధాదుల వర్ణించునప్పుడు స్రగ్ధరా మహాస్రగ్ధరావృత్తములనే వాడుదురు.

కృత్యారంభమున సాధారణముగా శార్దూలము నుత్పలమాలికను వాడెదరు. ఇవన్నియు నుచితత్వములోనికే చేరును. వృత్తములు భావానుగుణముగానే వ్రాయ వలయును. లేనిచో ననౌచితితో రసభంగముకూడ నగును.

శ్లో. అనౌచిత్యాదృతే నాన్య ద్రసభంగస్య కారణమ్।
ప్రసిద్ధౌచిత్యబంధస్తు రసస్యోపనిషత్పరా॥ (ధ్వన్యాలోకము)

ఔచిత్యపోషణమునందుఁ గవిబ్రహ్మ తిక్కనగారు సుప్రసిద్ధులు. కీచకవధ ఘట్టములో ద్రౌపదీపాత్రము నెంతచక్కఁగాఁ బోషించినారో యెరసినారుకదా? ఒకప్పుడు స్థూలదృష్టికి ననౌచితితోఁ గన్పట్టునదే సూక్ష్మదృష్టితో నౌచిత్యముతో నుండును.

శ్లో. చకార కాచి త్సితచందనాంకే కాంచీకలాపం స్తనభారపృష్ఠే
ప్రియంప్రతి ప్రేషితచిత్తవృత్తిః నితంబబింబేచ బబంధ హారమ్.

(కావ్యానుశాసనము)

ఇక్కడ భూషావిపర్యయమగుటచే నలంకారానౌచిత్యదోషము పొడసూపినను బ్రియునియందుఁ దనదృష్టి లగ్నమగుటచే నలంకారమండనవిపర్యయ మౌచిత్యాపాదకమగానే యున్నది. ఈస్థలమున నిట్లు వర్ణించుటయే సముచితము.

ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్॥

రససిద్ధమైన కావ్యమున కౌచిత్యమే స్థిరజీవితమంటు కావ్యములో రస మున్నను ధ్వనియున్నను అలంకారములున్నను, గుణములున్నను నౌచిత్యమువినా యేమియు

శోభితవవు. అలంకారముల కుచితత్వము లేనిచోఁ గంఠమున మేఖలను నితంబమున ముత్యాలహారమును బెట్టునట్లుండునని, గుణముల కుచితత్వముండనిచోఁ బ్రణతుని గదరినట్లును శత్రువును గరుణించినట్లు నుండునని క్షేమేంద్రుఁడు వ్రాసియున్నాఁడు.

ఇట్టి యౌచిత్యమును జక్కఁగాఁ గాపాడిన సంస్కృతమహాకవులలోఁ గాళిదాసాగ్రగణ్యుఁడు.

ఆంధ్రవాఙ్మయమునందుఁ జేరెన్నిక కెక్కిన కావ్యములలో నీ యౌచిత్యమే మనకుఁ దఱచు గనుపట్టుచుండును. పూర్వాంధ్రకవులే కాక యాధునికకవులలోఁ గూడ దీనిని గాపాడినవారు చాలమంది కలరు. అట్టివారి కావ్యములే నిత్యనూతనములై బహువిధములుగాఁ బ్రచారమునంది యక్షరకీర్తి నార్జించుకొనఁగలుగును.

ఆంధ్రసారస్వతము నవీకరీతులుగా మనము పోషింపఁజూచుచున్నారము. ఎవ. శౌ వాదమును లేవఁదీసినవారెవరేమతము నెలకొల్పఁ బ్రయత్నించినను నవన్నియును భాషాభ్యుదయమునకే కారణములు. ప్రాచీనయుగములో కంటె నేఁడు వాఙ్మయాభివృద్ధికిఁ బెక్కుమార్గము లేర్పఱచుకొంటిమి. గద్యవాఙ్మయమును వ్యాపకము చేయుచున్నారము. పత్రికలు నడపుచు విదేశీయసాహిత్యతత్త్వమును గొంతవఱకు దేశీయసోదరులకు బోధించుచున్నాము. పూర్వము లేని నవలావాఙ్మయమును మంచిప్రచారములోనికిఁ దెచ్చినాము. పఠనపద్ధతులలోను విద్యావిధానములోను గొప్ప మార్పులు కలుగఁజేసినారము. భాషను సర్వతోముఖముగా వ్యాపింపఁజేయవలయునని వ్యావహారికవాదము నొకటి లేవనెత్తినారము. వాఙ్మయోద్ధరణమునకు మన శక్తి వంచనము లేకుండఁ బాటుపడుచున్నాము. ఈ ప్రయత్నములలో నౌచిత్యానౌచిత్యములను మాత్రము మనము లెస్సగాఁ బరిశీలింపవలసియున్నది. ఆ పరిశీలనము కలిగినప్పుడుగాని మన వాఙ్మయ మభివృద్ధినొందుచున్నదని సభిజ్ఞులకుఁ దృప్తిగా నుండనేరదు.

ద్రోణుఁడు

(శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు)

భరద్వాజుండను మహర్షి గంగాద్వారమునఁ దపమాచరించుచు నొకనాఁడు... జలక్రీడలాడు ఘృతాచియను నప్సరసను [illegible] మైన [illegible] చూచి [illegible]. నందుచే [illegible] [illegible] యా ద్రోణుఁడు ... జనించె [illegible]

పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు [illegible] సంభవుఁడని వ్రాసియున్నారు.

ఆకాలమున [illegible] ద్రోణుఁడు [illegible] ... [illegible] ... [illegible] ... ద్రోణుఁడని [illegible] దూషింపలేము [illegible] [illegible] ... [illegible] సందే [illegible] వల మవివేకము. [illegible] ... భారత [illegible] కారుఁడే నిర్ణయించెను [illegible]

... ద్రుపదుఁడును భారద్వాజుఁడును బరస్పరస్నేహముతో ... సకలశాస్త్రములం జదివి ... రి ... ద్రోణుం డగ్నివేశుండను మునివలన ... ధనుర్విద్య ... పరశురామునికడ ... దివ్యాస్త్రములు గ్రహించి ... శస్త్రగురుండని ఖ్యాతివడసి కృపిని వివాహమై యశ్వత్థామం గని దారిద్ర్యబాధ ... మిక్కుటింపగ ద్రుపదుఁడు సత్కారము చేయునను గంపెడాసతో ... దర్శింప నతఁడు రాజ్యాధికారమత్తతచే నవమానించెను. ద్రోణుం డాకారణమువలన ద్రుపదు ... సాధింపఁదలంచెను. కాని ... సాధించుట సామాన్యముగాదు ... దరిద్రబ్రాహ్మణున కది యెట్లు లభించును? ... హస్తిపురి కరిగి కురుపాండవుల కస్త్ర ... విద్య ... ధనుర్విద్య నేర్పి ... గురుదక్షిణగా ... ద్రుపదుం గట్టితెప్పించి తన యవమానమును దీర్చుకొనెను ... కురుపాంచాలురకు జరిగిన సంధివలనఁ గురురాజ్యమునకు సంక్రమించిన మాకంది రాజ్యమునకు నుత్తరపాంచాలరాజ్యములో నర్ధభాగ ... మునకు రాజయ్యెను.

... శాస్త్రిగారు ద్రుపదద్రోణుల విరోధమే యుద్ధమునకు ముఖ్యకారణమైనదని వ్రాసియున్నారు.

... కృష్ణతాడనా ద్దంతభంగః ... ద్రోణునకు ధృతరాష్ట్రదుర్యోధనులు ... పాండవులకుఁ జేయుచున్న యపకారము లెంతమాత్ర మిష్టములేదు. కాని ... ధృతరాష్ట్రు నాశ్రయించుకొనియున్న కారణముచే భీష్మునితో పాటు ... కురుపక్షమున యుద్ధము చేయక తప్పినదికాదు. ... పాండవులతో ... ద్వేషము తగదనియు వారు బలవంతులనియు ... దుర్యోధనునకు హితోపదేశము చేసెను. ... సంధిసేయుటకై ... తన రాజ్యమిచ్చుటకుఁ గూడ సంసిద్ధుఁడయ్యెను ... పాండవులకు జయము నిశ్చయమని ... త్రికరణశుద్ధిగాఁ దెలిసియు స్వామిహితార్థము ... చావునకుఁ దెగించి ... కుమారునితోఁ గృపునితో ... యుద్ధమునకు సంసిద్ధుఁడయ్యెను. భీష్ముఁ డాధిపత్యము వహించిన పదిదినములలో నతనికిఁ గుడిభుజముగా నిలిచి ... పాండవప్రతాపమును దూలించెను. భీష్మవధానంతరము ... సైన్యాధిపత్యమున నభిషేకింపఁబడి ... యుద్ధము చేయుటచేఁ బాండవు లనుభవించిన కష్టములకు మితిలేదు. సైన్యాధిపత్య మవలంబించునపుడు దుర్యోధనునకు ధర్మజుం బట్టియిచ్చెదనని యతఁడు వాగ్దానము చేసియున్నాఁడు ... పద్మవ్యూహమును బన్ని ... నిలచెను. అమానుషమైన యావ్యూహముం గని పాండవయోధులందఱు దిక్కుమొగములతోఁ జూచుచు నూరకుండిరి. ... శస్త్రప్రయోగదక్షుఁడు, దివ్యాస్త్రవేది. ... ద్రోణుం డెట్టి సామర్థ్యము గలవాఁడు ... దుర్యోధనుఁడు [illegible] గకా ... పక్షపాతబుద్ధిచే ... ద్రోణుఁ డీ [illegible] దూషించెను. ... [illegible] ... పాండవపడంగిరి. ... కర్ణుఁ [illegible] ... [illegible] ధారణవిద్యాబలము [illegible] ... [illegible] ... సారథిని [illegible] ... [illegible] జంపించెను. [illegible] ... ద్రోణుఁడు ... [illegible]

యుండలేదు ... కాని ద్రోణుం డెంతనేర్పు ... చూపించెనో కృష్ణార్జును లంతకంటె వేయిరెట్లెక్కువగాఁ జూపినందువలన ... విఫలుండగుట సంభవించెను.

...యుధిష్ఠిరగ్రహణమునకై వేచి ద్రోణుఁడు ...విరథుం జేయుటతోడనే యతఁ డస్త్రము విడిచి భూమిమీఁద నూర్ధ్వబాహుఁడై నిలిచియుండ ... సమీపించినతోడనే ... రాజువోయెనని ... పాండవయోధు లాక్రందించిరి. ధర్మజుఁడు ... సహదేవు రథం బెక్కెను. సాత్యకి యడ్డుపడుటచే ద్రోణునకు ధర్మజుం బట్టుట కశక్యమయ్యెను... విధివైపరీత్యమున వ్యర్థమైనది ...

యుద్ధములోఁ బాండవులకు ద్రోణునివలనఁ గలిగిన కష్టములకంటె నధికముగా భీష్మునివలనఁగాని కర్ణునివలనఁగాని తదితరు లెవ్వరివలనఁగాని కలుగలేదు ... మాత్స్య పాంచాలబలమును సాన్వయముగాఁ దెగటార్చెను. లోకోత్తరప్రభావుండైన యభిమన్యుం జంపించెను. ధర్మజుం బట్టి దుర్యోధనున కిచ్చుటకుఁ బ్రయత్నించెను... స్వామిహితపరాయణుఁడు, ధర్మపక్షపాతి, శిష్యవత్సలుఁడు ...

... పాండవసేనలో ద్రోణుని జయింపఁగలవారు ముగ్గురు ... ఆముగ్గురిలో భీమార్జునుల కవకాశము గలుగలేదు. కృష్ణుఁడే వధించుటకుఁ దగినంత కారణము సంభవింపదు ... ద్రుపదునిచే ద్రోణవధార్థము కల్పింపఁబడిన ధృష్టద్యుమ్నుఁడన్ననో ద్రోణుని వధించుటకు సమర్థుఁడే కాఁడు. అవసాన సమయమునఁగూడ ద్రోణునిచే నవమానింపఁబడియున్నాఁడు కాని ద్రోణునిమీఁద నస్త్రప్రయోగము చేయుటకైనను ... శక్యముకాదు. ఈకారణము చేతనే .... కృష్ణుఁడు ద్రోణవధార్థము ధర్మరాజుచే నసత్యమాడింపవలసివచ్చెను ...

.. కృష్ణుఁ డవలంబించిన యీతంత్ర మతిచిత్రము ... పితాపుత్రులయందుఁ గాని మిత్రులయందుఁగాని సోదరులయందుఁగాని యుక్తసమయమునం దీతంత్రము ... ప్రయోగింపవలయును . జరాసంధునికడ బలవంతులు సోదరులు ... ప్రాణస్నేహితులు నగు హంసడిభకు లను ... సేనాధిపతులు గలరు. జరాసంధుఁడు ద్వారకమీఁద దండెత్తినపు డాయిరువురు యాదవవీరులతో నతిభయంకరముగాఁ బోరాడుచుండ వారిని జయించుటకు శ్రీకృష్ణుఁ డీతంత్ర మవలంబించెను ... డిభకుఁడు చచ్చెనని ... విజయదుందుభులు మ్రోగించినతోడనే యది నిజమనితలంచి ... హంసుఁడు వెంటనే ప్రాయోపవేశముచేసి పోయెను. అట్లుచచ్చిన హంసునిజూచి డిభకుఁడు... చచ్చెను... కృష్ణుఁ డీతంత్రమునే .. ద్రోణాశ్వత్థామలయందుఁ బ్రయోగించెను. కుమారు మృతివార్త విని శస్త్రము త్యజించి ప్రాయోపవేశముచే ... సిన ద్రోణుం కంఠమును ధృష్టద్యుమ్నుఁడు [illegible] మృతినొందిన తండ్రిని జూచి యశ్వత్థామ ప్రాణము [illegible] కాని ధృష్టద్యుమ్ని [illegible] సమగ్రముగా [illegible] పిమ్మట నేదియెట్లు పరిణ[illegible] పాండవ[illegible] తలఁగలిగిరి.

[illegible]గా ద్రోణుఁడు నాలుగు పగళ్ళు ... సైంధవవధనాఁటి రాత్రి నయిదవనాఁ[illegible]డియలు పోరాడి ... విరాటద్రుపదులు మొదలగు మహారథుల వేలకొలఁది నురుమాడి ... పుత్రశోకముతో ... పుణ్యలోకములను గమించెను.

శూన్యతాఖ్యకరంజములో నారిదిఁ బూచు
పూలగుత్తులుసుమ్ము దుఃఖాళులెల్ల. 451

తే. రామ! మనుజుల కేదురారంభవితతు
లేదురాచారములు మఱి యేదురాధు
లాదవు వానికి నవిచార మొకఁడె మూల
మవని వేతాళములకు ధ్వాంతౌఘమట్లు. 452

చ. అమలవిచారదూరమతు లౌనవివేకు లనేకదుఃఖబీ
జములకు భూరుహాలములు, సర్వవిపల్లతికావసంతముల్
సుమీ, అల వారిపొందునకు శోకమె ముఖ్యఫలంబు. గాన నో
విమలగుణాఢ్య! అట్టియపవిత్రుల దూరమునం దృజింపుమీ. 453

తే. అనఘ! అవిచారి యైననరాధముండు
సాధుకార్యంబు నొకఁడైన సలుపలేని
వనతరువుభంగి వ్యర్థజీవనుఁడు గాన
వానితోఁ బొందు నీ కెందు వలవదయ్య! 454

తే. వినుము జనుషాంధుఁ డన నవివేకియొసుమీ!
నిఖిలజంతువులకు శోచనీయుఁ డతఁడు
దివ్యచక్షువు సువివేకదీపితుండు
ఆపదల గెల్చి పురుషార్థ మందు నతఁడు. 455

క. అవిచారవినష్టాత్ముం
డవునజ్ఞునియట్లు రోగియైన మహాన
ర్థవిహతచిత్తుం డైనను
ప్రవిమలగుణనిలయ! దుఃఖభాజన మగునే! 456

తే. మోహమయమును నంధాంధమును నయి తగు
నజ్ఞహృదయంబునుఁ మఱి యజ్ఞహృదయ
మును నిరంతరదుఃఖంబు లనుభవించు
కొఱకె నిర్మింపఁబడెనోపు గుణనిధాన! 457

చ అనఘ! మనుష్యుఁడై పొడమి యాత్మవిచారము లేనివానిజీ
వనమునకంటెఁ గర్దభభవం బగుదర్దురజీవనంబు, వి

డ్జని యగుకీటజీవనము, సాంద్రితమఃకుహరాహిజీవనం
బును గడుమే లటంచుఁ దలపోయఁగవచ్చును నిశ్చయంబుగన్.

క. కావున నవిచారిత్వము
వేవేగఁ బరిత్యజించి విద్వజ్జనసం
భావిత మగుసువిచారము
గావింపుము భవమహాబ్ధిఁ గడచుతలఁపునన్. 459

వ. అని వచించి వసిష్ఠమునిచంద్రుండు రామచంద్రునకు వెండియు
నిట్లనియె 460

క. సంతోషమె సుశ్రేయము
సంతోషమె పరమసౌఖ్య సాధనము నగున్
సంతోషవంతుఁ డిల న
త్యంతం బగుచిత్తశాంతి నందుఁ గుమరా! 461

క. దోషవినాశకమై సువి
శేషానందానుభూతిఁ జేకూర్చెడు సం
తోషంబువోలె నలపీ
యూషరసోర్మ్ములును సుఖము నొసఁగవు రామా! 462

క. సంతోషం బనియెడిభాస్వంతుం డుదయింప మనుజపద్మ మవిద్యా
ధ్వాంతత్రియామచే నిసుమంతయు సంకోచమంద దమలచరిత్రా!

క. సంతోషభాగ్యసుఖవి
శ్రాంతమనస్కు లగుపరమశాంతాత్ముల కా
శాంతాతతసామ్రాజ్యం
బంతయు నొకశుష్కతృణలవాభమ కాదే! 464

క. సంతోషామృతపానని
రంతరసంతృప్తు లగుమహాత్ముల కసమా
నంతమహాభోగశ్రీ
సంతానం బంతయును విషం బటు తోఁచున్. 465

క. సంతోషవంతుఁ డగుచున్ సంతృప్తిం గలిగి దుగ్ధజలధిగతి శుచి
స్వాంతుం డగుపూర్ణాత్మునిచెంతన్ శ్రీకాంత తా వసించున్ సతమున్.

క. సంతోషనిత్యపరిపుష్టాంతఃకరణుని సమస్త మగుసంపదలున్
జెంతం జేరి కొలుచు భూకాంతుని కింకరులువోలెఁ గమనీయమతీ!

క. సంతోషామృతపూర్ణ
స్వాంతుం డగుపూరుషునకుఁ జంద్రునకు బలెన్
సంతాపరహితమై మతి
శాంతిం గని శాశ్వతంపుస్థైర్యము నందున్. 468

క. చీఁకుం జింతయు లేక ము
దాకరమై యెవనిచిత్త మలరు నతఁడు జ్యే
ష్ఠాకాంతకొమరుఁ డయ్యును
లోకేశ్వరుఁ డైనయట్లు లోన సుఖించున్. 469

క. తనయంద తానె స్వాస్థ్యంబును గని సంతుష్టి నుండుపూరుషునం దా
ధినికాయ మడఁగిపోవును ఘనపాంసువ్రజము వానకారునఁ బోలెన్.

క. శీతలమును శుద్ధంబును వీతకలంకంబు నయినవృత్తిని సంతో
షాతతచిత్తుఁడు రాజిలు శీతాంశుఁడు నిండుఁదనముచేతం బోలెన్.

క. సంతోషశాలి యగుసు
స్వాంత మ్మెటువంటివిషమసమయములందున్
జింతలు సనుకొనెనేనియుఁ
జింతాకంతయును దిగులు చెందదు రామా! 472

క. సంతోషశీతలం బగుస్వాంతము విజ్ఞానదృక్ప్రసారంబున న
త్యంతవికాసము గను భాస్వంతునికిరణముల నంబుజంబువిధానన్.

క. సమకూడనివాంఛితమును
సమకూడినవాంఛితమును సమతఁ గనుచు ఖే
దమునున్ మోదము నందని
యమలుఁడు సంతోషశాలి యనఁబఱఁగు నిలన్. 474

క. లభియింపనియది కోరక
లభియించినదానిఁ గొనుచు లలితాధ్వమునన్
శుభవృత్తిని జరియించెడి
సుభగుఁడు సంతుష్టుఁ డనఁగఁ జొప్పడు రామా! 475

క. సంతోషయుక్తసమతా
క్రాంతమనస్కుఁ డగువరుమొగమ్మును గనుగొ
న్నంత జనుల కొదవుముద మ
నంతధనప్రాప్తి నైన నగునె? కుమారా! 476

క. అమలగుణశాలి సమ్మతసమతాలంకారశోభి సదమలచిత్తుల్
శమధనులు మునివరేణ్యులునమరులును నమస్కరింతు రధికప్రీతిన్.

క. ఎందనుక మానసము తన
యంద తనంతటనె మోద మంద వలఁతి గా
దందనుకఁ గలుపు పొలమున
యందుంబలె మొలచుచుండు నాపదలు మదిన్. 478

క. ఆసల కగ్గంబై సంతోసంబు గనంగ లేనిదుర్మనమం దు
ద్భాసింపదు జ్ఞానమిలన్ మాసినయద్దమున నాననమునీడవలెన్. 479

క. కానఁ బురుషుండు తనలోఁ దానే పూర్ణత్వమూని తగుయత్నమునన్
బూనిక నఖిలార్థంబుల మానుకొనన్ వలయుఁ దృష్ణ మాన్యచరిత్రా!

—♦ సాధుసంగము ♦—

వ అని వాక్రుచ్చి బ్రహ్మవిద్యాగరిష్ఠుం డగువసిష్ఠుండు రఘుకుల
శ్రేష్ఠున కిట్లనియె రామా! సర్వావస్థలయందును సంసారోత్తారణం
బున సాధుసమాగమంబు మానవులకు మహోపకారంబు గావించు.

తే. సాధుసంగాఖ్యకల్పవృక్షమునఁ బొడము
స్వచ్ఛమైనవివేకపుష్పంబు నెవరు
గురుతరాదృతిఁ గాపాడుకొనఁగ నేర్తు
రమ్మహాత్ములు మోక్షఫలార్హు లనఘ! 482

ఉ పండితులైనవారిసహవాసము చేకుఱినప్డు శూన్యమై
యుండుగృహంబు పూర్ణమయియుండినయట్టులె యుండు, మిత్రయుల్
బందువువోలె నుండును, విపత్తులు సంపదలట్లె యుండు రే
యెండవిధాన నుండు నెదురెండయు భానుకులైకమండనా! 483

ఉ. ఆపదపేరితమ్మికి హిమాంబువు, మోహతమిస్రకోటికిన్
దీపము, పాపరూపపటునీరదపాళికి మారుతంబు, సం

తాపనిదాఘబాధకును దామరసారికరప్రసారమై
దీపిలు సాధుసేవ కిల ధీరవరేణ్య! సమాన మెద్దియా? 484

క. ధీవర్ధక, మజ్ఞానమహావృక్షవిదారకము, దురాధివిదళన
ప్రావీణ్యయుతము సాధులసావాస మనంగ రామ! సామాన్యంబే!

క. ఆరామసేచనంబునఁ జారుతరప్రసవగుచ్ఛసముదయమువలెన్
సూరిజనసేవనంబున ధీరాత్మ! వివేకరత్నదీపము వొడమున్. 486

చ. పురుషవరేణ్య! సాధుజనపుంగవ! సంగమభూరిసంపదన్
బరమ, మబాధకంబు, నిరపాయము, నిత్యవివర్ధమానమై
పరగెడు నిర్వృతిం బడయవచ్చును గావున నెట్టిదుర్దశల్
దొరకొనినప్పుడైన నది త్రోవఁగరాదు నిమేషమేనియున్. 487

క. సాధుజనారాధనములు,
బోధార్కోద్బోధనములు, పురుషార్థబృహ
త్సాధనములు, చిత్తతమ
శ్శోధనములు, మోదవహ్నిశుష్కేంధనముల్. 488

మ. పరిశుద్ధంబును శీతలంబు నగువిద్వత్సంగగంగౌఘమం
దు రహిన్ స్నానమొనర్చుపుణ్యులకు నెందున్ దానముల్ తీర్థముల్
పరమామ్నాయములున్ దపశ్చరణముల్ భవ్యవ్రతౌఘంబు ల
ధ్వరముల్ మున్నగుపుణ్యకర్మములు వ్యర్థంబుల్ సుమీ రాఘవా!

క. గలితగ్రంథులు నీరా
గులు నిస్సందేహమతులు గుణమణిభూషో
జ్జ్వలు లగుపురుషవరేణ్యుల్
గలిగినయెడ నితరపుణ్యకర్మము లేలా! 490

వ. కావున ముముక్షువు లగువారలు దరిద్రు లనర్ఘమణులంబోలె
విశ్రాంతచిత్తు లగుసాధుపూరుషులఁ బరమప్రయత్నంబున నరయు
చుండవలయు. 491

తే. సత్సమాగమసౌందర్యశాలిని యగు
ధీయుతులమతి యప్సరస్స్త్రీలలోన
నిందిరాదేవిచందాన నెల్లదశల
నెల్లవేళలఁ గడువిరాజిల్లుచుండు. 492

తే. ఆత్మసంప్రాప్తికై యత్న మాచరించు
ధన్యు లందఱిలోన నేధన్యతముఁడు
సాధుసంగతి వీడక సంచరించు
నాతఁ డవతంసభూతుఁడై యడరుఁ జుమ్ము. 493

తే. కాన విచ్ఛిన్నసంశయగ్రంథిమతులు
సర్వసంమతులును నైనసాధువరుల
నెల్లవెరవుల సేవింపఁ జెల్లు నీకు
వారు భవవారిధికిఁ గర్ణధారు లగుట. 494

తే. నరకవహ్నుల నార్ప ఘనాఘను లగు
ఘనుల నతిసాధువులఁ దిరస్కారబుద్ధి
నెవరు నిర్లక్ష్యముగఁ గాంతు రవనిలోన
నారకాగ్నికి శుష్కేంధనములు వారె. 495

క. లేవడియును దుఃఖంబును జావున్ మొదలైనసంధిజాడ్యము లెల్లన్
బావనసాధుసమాగమజీవాతువుచేఁ బ్రశాంతి చెందును రామా! 496

తే. అనఘ! సంతోషమును సాధుజనులచెలిమి
శమమును, విచార మనునివి జనవితతికి
సంసరణఘోరవారాశి సంతరింపఁ
బరమసాధనములును నై పరగుఁ జుమ్ము. 497

తే అరయ సంతోష మన్నదే పరమలాభ,
మార్యసాంగత్యమే పరమాశ్రయంబు,
సుచిరవిచార మనునదే పరమబోధ,
మాత్మశాంతియె పరమసౌఖ్యంబు సుమ్ము. 498

వ. భవభేదనదక్షంబు లగునీచతురుపాయంబుల నేమహాత్ము లభ్య
సింతు రట్టివారు మోహవారిపరిపూర్ణం బగుసంసారార్ణవంబునుండి
తూర్ణంబుగ సుత్తీర్ణు లగుదురు అట్లుగాక. 499

తే నాల్గుపాయాభ్యసనసమర్థత కలుగని
వార లిం దొకఁడేనియు సేయవలదగు
నేయొకం డభ్యసించిన నెల్లయువియు
నభ్యసింపఁబడ్డవే యగుఁ గాన. 500

క. ఒక్కొక్కండీ నాల్గిటఁ
దక్కినమూఁడింటిఁ గూర్పఁదగినది కానన్
మిక్కిలిజతనంబున నే
గొక్కఁడొ గొనవలయు నన్నియును గొనుటకునై. 501

సీ. శమశాలియందు విచారంబు సాధుసాం
గత్యంబు సంతోషకలన యొదవు.
అరయ విచారియం దలఘుశమంబును
సత్సంగతియు సంతసమును గలుగు.
సంతోషియందు సత్సాంగత్యమును శమం
బును విచారంబును బొడముచుండు
సాధుసంగతి గల్గుజనునందు శమము వి
చారంబు మఱి సంతసమును గూడు

తే. ఇట్టినరులందు వేలుపుఁజెట్టుచెంత
నున్నయటు శ్రీయు, మున్నీటివెన్నయందుఁ
బోలె సౌందర్యముఖగుణంబులు, సుమంత్రి
యగునృపాలునకట్లు జయంబు గూరు. 502

ఉ. కావునఁ బూనికన్ బురుషకారబలంబునఁ జిత్తమత్తదం
తావళమున్ జయించి పయినాల్గుగుణంబుల నొక్కఁడేనియున్
జేవలఁతిం బొనర్చుకొనఁజెల్లును నీ, కటుగాకయున్నచో
దేవుఁడ వౌదుగాక కడతేరదు సంసరణంబు రాఘవా ? 503

తే. ఒక్కసుగుణంబు పొదలినఁ బెక్కుదోష
ముల జయించెడిసద్గుణమ్ములును బెరుగు
నొక్కదోషంబు పొదలినఁ బెక్కుసుగుణ
ములను హరియింపఁగలదోషములును బెరుగు. 504

వ. రామచంద్రా! యెల్లజంతువులయందును శుభాశుభ మార్గద్వయంబు గలవాసనావాహిని మనోమహావనంబునం దనవరతంబును నతి వేగంబునం బ్రవహించుచుండు. అయ్యది నీచే నేత్రోవం బెట్టం బడు నాత్రోవన యరుగుఁగావునఁ బురుషప్రయత్నబలంబున దాని

శుభమార్గంబునంద నడిపింపవలయు నని వక్కాణించి యమ్ముని
వరుండు వెండియు నిట్లనియె. 505

—♦ గ్రంథసంఖ్యాదికవర్ణనము ♦—

తే. వినుము రఘురామ! ఉక్తరీతిని వివేక
మెవ్వఁ డార్జించు నట్టియహీనమతియె
అస్మదీయోక్తులు వినంగ నర్హుఁ డగును
నీతిశాస్త్రంబు నాలింప నృపతివోలె. 506

క. కడునిర్మలాత్ముఁ డగుచుఁ
జడసంగతి లేకయుండుసన్మతిగద యో
గ్యుఁడు సుజ్ఞానమునకు, శర
దుడుపతి కాకసమువోలె నుజ్జ్వలచిత్తా! 507

తే. ఈవు పరిపూర్ణగుణలక్ష్మిచే వెలుంగు
నమలుఁడవుగాన మది సందియము త్యజించి
మనసునందలిమోహంబు మాపఁజాలు
మామకోక్తుల నాలింపుమా కుమార! 508

క. ఫలభారానతమై యే
యలఘునిపుణ్యంబు వేరియమరద్రుమ విలసి
విలసిల్లు నతని కీని
ర్మలశాస్త్రము వినఁగ నుద్యమం బుదయించుఁ. 509

క. పరమపవిత్ర ముదారము
పరబోధప్రదము నగుచుఁ బరగెడి యేత
ద్వరవాక్సంపద్ధ కరయఁగఁ
బరమగ్గుణోత్తరుఁడు గాక పరుఁ డర్హుండే? 510

సీ. వినుము మోక్షోపాయ మనఁగ నొప్పారుచు
సారతరార్థప్రశస్తమైన
ఈసంహిత నెఱుంగుకృతకృత్యులకు మోక్ష
మరచేతి కబ్బినయామలకము.

— అప్పటి విరూపాక్షపీఠమంత్రులు, వైభవము —

ఇట్లు శ్రీవిద్యారణ్య భారతీస్వాములవారికిని నాకును నడచిన యుత్తరప్రత్యుత్తరములలోఁ గొందఱిపే ర్లుదాహృతములు. వారుగూడ నీచరిత్రమున కవసరమైయున్న వారే. అందాద్యులు రాచూరి వాసుదేవప్ప(శాస్త్రి)గారు. వారు శ్రీ స్వాములవారికిఁ బినతండ్రులే. పూర్వపీఠాధిపతికూడఁ బినతండ్రియే యగుటచే సహోదరుఁడగు వాసుదేవశాస్త్రిగారినే వారు సచివులుగా నేర్పఱచుకొనిరి. ఆసచివత్వమే విద్యారణ్యభారతీస్వాముల సన్నిధిని వినియోజితము. రమారమి 20యేండ్లు రాజప్రతినిధిగా నుండి వాసుదేవప్పగారు పీఠమును వృద్ధికిఁదెచ్చిరి. చాలధనము సంపాదించిరి. తాముగూడ ధనవంతులైరి. మిద్దెలు మేడలు గట్టించిరి. వెండిబంగారములతో వెలిఁగిపోయిరి. అదివఱకు వారి ప్రవర్తన మెట్లుండెడిదో యేమో కాని నేను వారిదర్శనము చేయునాఁటికి (ప్లవ సం. 1902) మహాగంభీరులుగాఁ గనఁబడిరి కం॥ అధరము గదలియుఁగదలక మధురములగు భాషలుడిగి మానవప్రతులై యను సుమతిశతకపద్య మయ్యెడ వారిపట్ల సార్థకమగుచుండెను. కాననే నేను శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షపీఠమున విద్వత్కవి బిరుదము నంది విద్వద్భృతసమక్షమునం దష్టావధాన శతావధానము లాచరించుచు యశస్వినై యున్నను వారి సాదరాహ్వానమునకును సంతోషపూర్వక సంభాషణమునకును బాత్రము గాకపోతిని. ఇట్లు వీర లెంతయు రంతుకెక్కి గుంతకల్లులో మిద్దెలు మేడలు కట్టుటయే కాక యాప్రాంతమునం దగ్రహారప్రభూము లధికముగా సగ్గముచేసికొని యన్నకొడుకునకు భాగ మీయకుండుటయు విద్యారణ్య భారతులకు విరోధ మంకురించెను. వీరి కొక యన్నయున్నవాఁడు. ఆయన పుత్రవంతుఁడుగూడ. అందువలన వీరికి విద్యారణ్యభారతులు విశ్రాంతి యిచ్చి మఱియొకరిని మంత్రిగా నుంచుకొనిరి. సమయము కొంత జరిగినను రసాభాసము లేకుండఁ బినతండ్రిచే భ్రాతకు భాగమిప్పించిరి.

మఱియుఁ విద్యారణ్యభారతులు నాకు లిఖించిన యుత్తరములో వేంకటాచలమయ్య ప్రభృతు లందఱు క్షేమమని యుదాహరించిరి. వేంకటాచలమయ్యగారు కడప జిల్లా, ప్రొద్దుటూరుగ్రామనివాసులు. మురికినాటిబ్రాహ్మణులు. వ్యవహారజ్ఞులు. స్వల్పముగా సంస్కృతాంధ్రోభయభాషాజ్ఞానమును సంతరించి విరూపాక్షసంస్థానమున విద్వద్గోష్ఠి నెఱపుచు విద్యారణ్యభారతుల విశ్వాసమునకుఁ బాత్రమై విశేషకాల మున్న యుద్యోగి. పదఁపడి ప్రధానిపదముగూడ నధిష్ఠించిరి కాని యాకాలమున శవ్వారు పేష్కారులు. ఆయనవలననే యాదియం దస్మత్కవిత్వాదిక మాసంస్థానమున వెల్లడి కాఁగలిగినది. ఆంధ్రసంస్కృతములలో నక్కడక్కడ నర్థములడిగియు సమస్యలిచ్చియు వారు నన్ను స్తనశల్యపరీక్ష సేయుటయు నేను సమర్థించుటయు వీక్షించియే నన్ను విద్యారణ్యభారతులు నిజపీఠసన్నిధిని నిలుపుకొనిరి. వీరితోడి విశ్వాసము హెచ్చుగా నా కుండుటచేతనే స్వకీయలేఖలో సంస్థానములో సర్వులు క్షేమముగా నుండుచున్నారనియు మిమ్ముల సర్వులును జాల నడిగినామని చెప్పినారనియు వ్రాయుటయే కాక

వేంకటాచలమయ్యగారు మిమ్ముల సర్వదా స్మరించుచునే యున్నారని వారితోడి సాన్నేహము ప్రత్యేకించి ప్రకటించిరి.

ఇఁక వేంకటస్వామి కుమారుని ... యుపనయనమైనదియని విద్యారణ్య భారతులచే విలిఖింపఁబడిన పీఠచరితము విదితము చేయవలసియున్నది. వేంకటస్వామిగారు విద్యారణ్యభారతుల యక్కపెనిమిటి. బళ్ళారిజిల్లా, ఆలూరుతాలూకా హాలహర్వి యవ్వారి నివాసము. ఇంటిపేరు జాజాలవారు. సంపన్నగృహస్థులు. వ్యవహారవిదులు. మృదువాక్కులు. మంచివక్తలు. పండితపక్షపాతులు- వాసుదేవశాస్త్రిగారిని వదలుకొన్నతరువాత విద్యారణ్యభారతీస్వాములవారు వెంకటస్వామిగారిచే నాస్థాన మలంకరింపఁజేయుటయుఁ బదిపదియేను సం॥ములపాటు బాగుగాఁ బనిచేసిరి. వాసుదేవప్పగారి వశమునఁ బీఠమును బీఠాధిపతియు నున్ననాఁటి సంగతి నన్నడుగవద్దు. అయ్యది యాకర్ణితమే. వేంకటస్వామిగారు విరూపాక్ష సంస్థానప్రధానామాత్యులుగా నున్నప్పటి విషయము విలోకితము. తత్సంస్థానము నేను వేంకటస్వామిగారి టైములోనే వీక్షించితి. ఆస్థానపండితులుగా నుండుఁడని వారే నన్నుఁ జేర్చుకొన్నవారు. అత్యభిమానము చూపిన వారు. అప్పటి పీఠవైభవమే వైభవము. అప్పటి యాదాయమే యాదాయము. అయ్యెడ వెండిబంగరుల వృష్టియే కురిసినది. తన్మయములైన మండపము లప్పుడే తయారైనది. పళ్ళెములు పంచపాత్రలు చెంబులు సెమ్మెలు నిది యది యననేల?. సంస్థానములలో వెండిబంగరులతో విలసిలఁదగిన యెల్లపరికరములును నేర్పఱచుచు సిద్ధిపేటలోఁ జాతుర్మాస్యవ్రతము జరుపు సమయముననే స్వాములవారిని దర్శించుటయుఁ దదాస్థాన పండితుఁడుగా నుండి యష్టావధాన శతావధానము లాచరించుచును నా యింద్రవైభవము నభివర్ణించుచును యశోధనం బార్జించుటయు నైనయది. 4 ఏనుఁగులు 4,5 పెద్ద గుఱ్ఱములు, 20 తట్లు, 30 పెద్దబండ్లు, చిన్నబండ్లు. ఆఁబోతుల ననుకరించు పెద్దయెద్దులు, చిన్నయెద్దులు, ఒంటెలు. 100గురు బ్రాహ్మణులు, 200 ఇతరపరిజనులు. మేనాలు, పల్లకీలు, పెట్టెబండ్లు- ఇంతవైభవముతో నేయూరి కేగినను నూరిమీఁద నూరు పడినట్లుండెడి యాపీఠవైభవ మప్పుడు చూడఁగలిగి యాపీఠాధికారులచేతను నర్థాధికారులచేతను నాద్రియమాణుఁడనై యశోధనము నార్జించియు నానంద మనుభవించియు నుండిన నే నాపీఠముననే పలుకరించువారు లేక పడమటికిఁ బొద్దుతిరిగిన పదఁపడి పథ్యపుమెతుకులురెండు తిని పడియుండవలసివచ్చినందులకుఁ బరితాప పడిపడి యాఖరుకు హంపిలో నిరుకు నీళ్ళువిడిచి వెళ్ళివచ్చితిని. వేంకటస్వామిగారినిబోలు విద్వత్ప్రియుఁడు విచక్షణుఁడు విత్తార్జనదక్షుఁడు వినీతుఁడు వెదకినను దొరకఁడు. తద్గాంభీర్యము తగినట్టే తత్స్ఫురద్రూపము తలఁచుకొనఁబడదు. దివానుకట్టపైఁ గూర్చుండి తీయగం బ్రసంగ మీయన చేయమొదలిడుటయుఁ జిన్నలుఁ బెద్దలు నందఱు నభిముఖులై హర్షపూర్వకముగాఁ బీఠాధిపతుల భిక్షాపాదపూజాదులకుఁ జేరిమిపై నూఱులిచ్చెడివారు. వస్త్రేణ వపుషా వాచా యను వచనమును సార్థకము చేయుచును స్వాధికారానుగుణములగు సకల మర్యాదలను జరుపుకొనుచును స్వ సంస్థాన సద్యశోధనసంపాదకుఁడై చనిన యీయన

కును నిప్పటి యాపీఠపుదివానులకును నెంతయో తేడా యాక్షింపఁబడియెడిని. పీఠప్రతిష్ఠనుబట్టి చనుదెంచి పెద్దగో చిన్నలో పండితు లెవరేని యున్నచో వారికిఁ దగుమర్యాద చేయవలసివచ్చునవియు నింకను నేవేవియో యిట్టికారణములే యుండియుఁ జాటుచాటునఁ గాఫీలు నుపమాలుఁ గాఁ జేసి గుజ్జాలు తిను నెజ్జబియ్యపుఁ గూటికే సర్వులతో పాటు సత్రమునకు సంసిద్ధమగు నిప్పటిదివానులవలెఁ గా దీవెంకటస్వామిగారు. మఠసత్రముతోపాటు తమదగ్గఱను నొక సత్రమే సాగించెడివారు విద్వాంసులకును విచ్చేసిన విప్రులకును మృష్టాన్న మాసత్రమున. వంటబ్రాహ్మణుఁడు. నీళ్ళబ్రాహ్మణుఁడు. తగు పరిచారకులు. ఇన్నివిశేషములు. ఇదియంతయుఁ బ్రత్యక్షముగా వీక్షించియు ననుభవించియు వారే నేను నేనే వారుగా నుండుటచే నేనుగూడఁ గొంత పెత్తనము వహించి తజ్ఞులకుఁ దగుమర్యాద గనఁబఱచియు వారి స్వరూపప్రకటనమున కధికారులయొద్ద నవకాశముగల్పించియు సత్కారములు చేయించియుం వ్రాసెదువ్రేఁకలుగాని యివి వట్టివికావు. పీఠాధిపతికిని నర్థాధికారికిని నత్యంతగౌరవ ముండుటచే నట్టి స్వాతంత్ర్యముతో నచట నుంటినిగాని యిప్పటిమఠాధిపతిచేతను మంత్రులచేతను జూడఁబడినట్లు చూడఁబడను. అప్పటి సన్మానము నా విద్యారణ్యభారతీ వేంకటేశ్వరశాస్త్రుల యాదరము నన్యజన్మమునఁగూడ మఱపను. ఆయుభయులు నామరణము నట్లాదరించిరి. వేంకటేశ్వరశాస్త్రిగారు సంపన్నగృహస్థులగుటయే కాక భాస్కరాచార్యులుకూడ నగుటచేఁ బ్రత్యేకించి స్వసంచారముగూడఁ జాలనుండెడిది. అందుల కాదేశపు వైశ్యులు వీరిని వేడుకొనుచుందురు. స్వాములవారికిని సంచార సమర్థత చక్కఁగాఁ గలిగియుండుటచే నెవరినో యొకరిని పేరుకు దివాను నొనర్చి పనివెళ్లవేసికొనఁదలఁచి వెంకటస్వామిగారి వేఁడికోలును విశ్వసించి యాత్మీయదేశగమనమున కాజ్ఞ యిచ్చుటయు నట్టివా రాసంస్థానమున లేనిదశ యప్పటినుండి పట్టినది. అప్పుడప్పు డరుదెంచి యవసరకార్యము లాచరించుట తప్ప మంత్రి పదమున మరల స్థిరముగా నుండినవారు కారు. కాని హంపిదేవస్థాన మంత్రిగా నాజ్ఞప్తులై యశోదాయకముగా నాపనిమాత్రము నెఱవేర్చుచుండిరి. హంపి దేవస్థానమునకు ధర్మకర్తలు విరూపాక్షపీఠాధిపతులు. ఆ విరూపాక్షేశ్వరున కగ్గలము నిషాములున్నవి. అప్యాదాయమే కాక యాత్రికుల మొక్కుబడులు నత్యంతము. ఆ క్షేత్ర మనుదినము యాత్రికులచే నాపూర్యమాణము. చైత్రపూర్ణిమకు జాతర. ఆజాతర కనేకదూరదేశములనుండి 60 వేలషుమారుజన మరుదెంచెడు. అధికతముగా నావిరూపాక్షేశ్వర దేవాదాయము వేలసంఖ్యను విలసిల్లెడిని. కోదండరామస్వామిమొదలగుకొన్నిదేవతల యాలయములుకూడ దీనిక్రింద నుండియున్నయవి. కనుక నదియుం నొక సంస్థానమై స్వాములవారిచే సంరక్ష్యమాణము. అట్టి యమూల్యసంస్థకే యమాత్యులై వెంకటేశ్వరశాస్త్రిగారు విశేషకాల (ఆమరణ) ము స్వాధికారమును సార్థకపఱచిరి. సల్పవలసిన నద్వ్రియ మంతయు సల్పుచును నుత్సవము లూర్జితముగా నొనరించుచును యాత్రికుల కఖిలసౌకర్యములును నమర్చుచును నన్నసత్రము సాగించుచును పేదసాదల నాదరించుచును బ్రాహ్మణసంభావనలు పచరించుచును బండితుల బహూకరించుచును

నప్పుడప్పు డగ్నిష్టోమాది మహాయజ్ఞములే యవనీసురులచే నాచరింపించుచు యశస్సు నార్జించి యంతరించిరి. వీరి కొక్కఁడే కుమారుఁడు. ఆయన పేరు శ్రీనివాసశాస్త్రి. మేనల్లుఁడగుటచే స్వాములవారి పూర్వాశ్రమపు సహోదరుని పుత్రిక యశ్వత్థమ్మనే రీయాయన యర్ధాంగిగాఁ బడసి యపత్యమును గాంచుచును వవ్వారి పెండ్లిపేరంట్రములు చేయుచును నలరారుచున్నాఁడు. ఇంటర్మీడియేట్ ప్యాసై యింత యాంధ్రభాషాజ్ఞానముగూడఁ గలిగి యీయన వేంకటేశ్వరశాస్త్రిగారివలెనే విద్వాంసులకు విధేయుఁడై యర్హసత్కారము లాచరించుచు యశస్సు నార్జించుచున్నాఁడు. వేంకటేశ్వరశాస్త్రిగారు విరూపాక్షదేవాలయాధికారమం దున్నపుటి విశేషములు దూరస్థుఁడనగు నాకుఁ దేరువరుసలం దెలియవు. దిగువపద్యములఁ దిలకించి తెలిసికొందురుగాక.

వేదాంత విద్వచ్ఛిరోమణి వేంకటరామశాస్త్రిగారు

బళ్ళారి మ్యునిసిపల్ హైస్కూలు సంస్కృతపండితులు

సీ. అతిభక్తి నిరువదియాఱువేల్ వెచ్చించి
కోటిబిల్వార్చన ధాటి నెఱపి
చర్చింప లక్షబిల్వార్చనంబు లటన్న
గణియింపరానన్ని గ్రాలఁజేసి
శతచండియాగంబు శంకరాచార్యప్ర
తిష్ఠయుఁ జేసి కీర్తిని గడించి
ప్రాకటాగ్నిష్టోమ మేకాదశమహాశ
లింగప్రతిష్ఠల లీల జరిపి
హంపీరథంబుల కనువుగూరిచి యవి
సాగు రాజపథంబు చక్కఁబఱచి
ప్రకటమన్మథసరోవరము జాగొనరించి
ఉరుశిలాభాండ మొం దుద్ధరించి
పురవైరికిఁ బ్రదోషపూజ క్రొత్తగ నిల్పి
రజతనందిని సమర్పణముచేసి
స్థిరత చిట్టప్ప గోపురమున కమరించి
అతనితోఁ దనకీర్తి నట్లె నిల్పి
పూర్వమందేనియును నిఁక ముందునేని
హంపి కెవ్వరేకాని యితోధికముగ
సలుపఁజాలని యుపకృతుల్ చాల సలిపి
ఇద్ధయశమును గొనె వేంకటేశశాస్త్రి.

పోషకులు

౧౩ పాలపర్తి రామబ్రహ్మముగారు, బెజవాడ

౧౪ టి. లక్ష్మణసింగుగారు, జనగాం.

౧౫ తిరుమలనల్లాన్ చక్రవర్తివరదాచార్యుల అయ్యవార్లంగారు
శాంతాపురము

౧౬ తూము రంగయ్యగారు, వకీలు - బెజవాడ

౧౭ బాకరాజు రామారావు దేశముఖుగారు, యాదవరము

సహాయులు

౧ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి.

౨ రాయచూరి బండేరావుగారు, అయినాపురము.

౩ రాజా మంత్రిప్రెగడ రాఘవరావుగారు - లింగగిరి.

౪ చిక్కరాజు మట్టపల్లిరావుగారు - చెలమర్తి.

౫ నాదరగుల్ సంగమేశ్వరరావు దేశ గారు శ్రీశ్రీ జగద్గురు
పుష్పగిరి సంస్థానపు ఏజంటు.

౬ అద్దంకి ... తిరువేంగడతాత దేశికాచార్యులయ్యవార్లంగారు.
తక్కెళ్ళపాడు.

౭ మల్లాది నరసింహమూర్తిగారు, ప్లీడరు, గురజాల.

౮ కురికాల వెంకటేశ్వరరావు దేశముఖుగారు, పులిగెళ్ళ.

౯ జింకా వెంకటసుబ్బారావుగారు, వకీలు, గురజాల.

౧౦ వడ్డిరాజు సత్యనారాయణరావు దేశపాండ్యాగారు, మేడిపల్లి.

౧౧ గొట్టిపర్తి సుబ్బారావుగారు, వకీలు, సింగరేణికాలరీసు.

౧౨ మారేపల్లి వెంకటకిషన్‌రావు, మాధవరావు దేశముఖుగార్లు

౧౩ దంటు లక్ష్మీనరసింహముగారు - సుద్దపల్లి [కాకర్లపల్లి

౧౪ ముద్దు చంద్రయ్య, మారేపల్లి మారుతిరావు దేశముఖుగార్లు

౧౫ పెసర వెంకటరెడ్డి దేశముఖుగారు, మల్లారెడ్డిపల్లె. [కొత్తపల్లి.

౧౬ వత్సవం భోగప్పయ్యశాస్త్రిగారు,
రిటైర్డు డిప్యూటీకలెక్టరు, గుంటూరు.

౧౭ వెంకటరామరెడ్డిగారు, పార్లపల్లి.

౧౮ కొత్వాలి కమలాకరరావు దేశముఖుగారు, నల్లపల్లి.

౧౯ రాయప్రోలు రాఘవదీక్షితులుగారు - కారుమూరు

౨౦ కురికాలవెంకటరామారావు దేశముఖుగారు, పరకాల.

౨౧ పసుమాముల నృసింహశర్మగారు, మునసబు - నల్లూర్లు.

అభినవసరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది త్రైమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనము లును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	విరూపాక్షపీఠగురుపరంపర ...	0	2	6
2	శాంతికాపరిణయ నాటకము ...	0	4	0
3	ధరణీశోద్ధారిణి [ప్రాచీనప్రబంధము] ...	0	4	0
4	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	0	2	6
5	విగ్రహారాధన ఖండనఖండనము ...	0	4	0
6	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము ...	0	10	0
7	సూతసంహిత (ఆంధ్రము) ...	2	0	0
8	భారతీయప్రబోధము (పిసుపాటి చిదంబరశాస్త్రి)	0	4	0
9	ధర్మనిర్ణయము ...	0	4	0
10	అస్పృశ్యతానివారణఖండనము (మల్లాది రామకృష్ణచయనులుగారు)	0	8	0
11	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)	1	0	0
12	డిటో నాగరఖండము (౨ సంపుటము)	1	8	0
13	డిటో నాగరఖండము (3 సంపుటము)	1	8	0
14	డిటో నాగరఖండము (౪ సంపుటము)	1	8	0
15	పల్నాటివీరచరిత్ర	0	12	0
16	భాగవతరహస్యములు	0	4	0
17	జాతిచర్చ (స్వకీయులచరిత్ర)	1	8	0
18	వధూవాంఛితవిడంబనము	0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్లపోస్టు,
గుంటూరు జిల్లా.